# ‘చేనేత రుణమాఫీని పూర్తిగా అమలుచేయాలి’

**పోలవరం, 28-1-16 :**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం పోలవరంలో చేనేత కార్మికులు రుణమాఫీని ఎలాంటి ఆంక్షలు, నింబంధనలు, షరతులు పెట్టకుండా పూర్తిగా అమలు చేయాలని, చేనేతరంగ పరిరక్షణకు, జీవించేహక్కుకోసం చేనేత కార్మికులు ఉద్యమించాలని డిమాండ్‌చేస్తూ ఏఐఎఫ్‌టియు(న్యూ) అనుబంధ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో స్థానిక గంగానమ్మ గుడిసెంటర్‌లో బహిరంగసభ కా॥బులిసర హేమాచలరావు అధ్యక్షతన జరిగింది.

ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్రకన్వీనర్ కా॥యద్దనపూడి సోని ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచబ్యాంకు దర్శకత్వంలో, నూతన జౌళివిధానం పేరుతో, ఎగుమతి ఆధారిత వస్త్ర ఉత్పత్తులు, యాంత్రీకీకరణ, సత్యం కమిటి సిఫార్సులు, చేనేత రిజర్వేషన్ల రద్దువంటి చేనేత వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ బడా టెక్స్‌టైల్ పరిశ్రమాధిపతుల వాణిజ్య, వ్యాపార ప్రయోజనాలకు ఊడిగం చేస్తున్నాయన్నారు. ఫలితంగా చేనేతరంగం సంక్షోభంలోకి కూరుకు పోయిందన్నారు. ఈ స్థితిలో చేనేత రంగ పరిరక్షణకు కార్మికులు సమైక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. రైతుకూలీసంఘం (ఆం.ప్ర)జిల్లా సహాయ కార్యదర్శి కా॥ జె.జగన్, ప్రజాతంత్ర చేనేత కార్మికసంఘం (ఆం.ప్ర), నాయకులు కా॥ పేరిశెట్టి విఘ్నేశ్వరరావు, కా॥ కొర్నిపాటి వెంకటేశ్వరరావులు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సోదాహరణంగా వివరించారు. సభకు చేనేత కార్మికులు 250 మందికి పైగా హాజరయ్యారు.

oooooo